Registered No. HSE/49. [Price : Rs.1.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY
## PUBLISHED BY AUTHORITY

No. 15] AMARAVATI, MONDAY, 22ND NOVEMBER 2021.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22ND November, 2021.

## L. A. BILL No. 15 of 2021.

**A BILL FURTHER TO AMEND SRI VENKATESWARA INSTITUTE OF MEDICAL SCIENCES UNIVERSITY ACT, 1995.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy second year of the Republic of India, as follows:-

1. (1) This Act may be called Sri Venkateswara Institute of Medical Sciences University (Amendment) Act, 2021. Short title and commencement

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

2. In Sri Venkateswara Institute of Medical Sciences University Act, 1995 (hereinafter referred to as the Principal Act), in section 2,- Amendment of section 2. Act No. 12 of 1995.

(i) for clause (b), the following shall be substituted, namely,-
"(b) 'Director' means "Director-cum-Vice-chancellor" and appointed under section 17";

(ii) after clause (b), as so amended, the following shall be inserted, namely,-

Act No. 30 of 1987.

(b-A) "Executive Officer" has the same meaning as in clause (13) of section 2 of the Andhra Pradesh charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987.

(iii) (k-A) Tirumala Tirupati Devasthanams has the same meaning as in clause (28) of section 2 of the Andhra Pradesh charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987.

(iv) (k-B) Tirumala Tirupati Devasthanams Board has the same meaning as in clause (2-a) of section 2 of the Andhra Pradesh charitable and Hindu Religious Institutions and Endowments Act. 1987.

(v) after clause (I), the following shall be added, namely:-

(m) "Sponsoring Institution" me ans the Tirumala Tirupati Devasthanarns referred to in clause (28) of Section 2 of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowment Act, 198 7 represented by the Executive Officer ."

Amendment of section 4.

3. In Section 4 of the Principal Act,-

(i) in clause (b) after the words "of teaching in", the words "Graduate and "shall be inserted.

(ii) in clause (e) after the words "to provide for", the words "Graduate and "shall be inserted.

Amendment of section 5.

4. In Section 5 of the Principal Act,-

(i) in clause (b), after the words "curricular for" the words "Graduate and" shall be inserted.

(ii) in clause (d), after the words "titles in", the words "Graduate and" shall be inserted.

(iii) after clause (k) the following new clauses shall be added, namely,-

"(l) To institute and award fellowships, scholarships, prizes and such other awards for recognition of merit as the University may deem fit;

(m) (i) The Sponsoring Institution shall have the right to cause an inspection to be made by such person or persons as they may direct, of the affairs and properties of the University, its buildings, laboratories, libraries, museums, workshops and equipment and of any college or institution maintained by the University and also to cause an enquiry to be made, into the teaching and other work conducted or done by the University, or in respect of any matter connected with the University. The Sponsoring Institution shall in every case give notice to the University of the intension to cause such inspection or inquiry to be made and the University shall be entitled to be represented there at.

(ii) The Sponsoring Institution shall forward to the Vice-Chancellor a copv of the inspection report for obtaining the views of the executive ooard and on receipt of such views, the Sponsoring Institution may tender such advice as they consider necessary and fix a time limit for action to be taken by the University.

(iii) The Executive Board shall within such time as the Sponsoring Institution may fix, report to them through the Vice-Chancellor the action which has been taken or is proposed to be ta ken on the advice tendered by them.

(iv) The Sponsoring Institution may, where action has not been taken by the University within the time fixed to their satisfaction, after considering any explanation furnished or representation made by the Executive Board issue such directions as they may think fit and the University shall comply with such directions."

**5.** In Section 7 of the Principal Act, for clauses (a) (b) (c) (d) (e) (f) and (g) the following clauses shall be substituted, namely,- Amendment of section 7.

"(a) the Chairman/Chairperson, TTD Board;

(b) the Executive Officer, TTD;

(c) the Director-cum-Vice-Chancellor;

(d) the Dean;

(e) the Registrar, and such other persons as may be prescribed to be officers of the Institute."

**6.** In Section 8 of the Principal Act,- Amendment of section 8.

(i) in sub section ( 1), for the words " The Chief Minister of Andhra Pradesh", the words "The Chairman / Chairperson of TTD" shall be substituted.

(ii) for sub section (2), the following shall be substituted, namely,-

"(2) The Chairman / Chairperson, TTD shall, periodically cause to be reviewed the progress of the Institute, in such manner as he/she thinks fit."

**7.** In section 9 of the Principal Act, for sub sections ( 1) to ( 17 ), the following sub sections shall be substituted, namely,- Amendment of section 9.

"( 1) Chairman/Chairperson. TTD;

(2) The Director-cum-'/Vicc-Chancellor;

(3) The Secretary to Government, Health Medical and Family Welfare Department, Government of Andhra Pradesh, or an officer not below the rank of Deputy Secretary to Government nominated by the Secretary;

(4) The Secretary to Government, Revenue (Endowments) Department Government of Andhra Pradesh or an officer not below the rank of Deputy Secretary to Government nominated by the Secretary;

(5) The Executive Officer, TTD;

(6) The Joint Executive Officer, TTD;

(7) The Vice Chancellor, Dr. NTRUHS, AP;

(8) The Dean of the Faculty of the Institute; and the Registrar of the Institute;

(9) Two members to be nominated by the TTDs, Tirupati;

(10) Two members of Faculty of the Institute to be nominated by the Chairman."

Amendment of section 11.

**8.** In Section 11 of the Principal Act, for sub sections (1) to (9), the following sub sections shall be substituted, namely,-

"(1) The Executive Officer, TTD;

(2) The Director-cum-Vice-Chancellor;

(3) The Joint Executive Officer, TTD, Tirupati;

(4) The FA & CAO, TTD;

(5) The Dean of the Faculty of the Institute;

(6) A member of the Tirumala Tirupati Devasthanams Trust Board to be nominated by the Chairman;

(7) The Registrar of the University."

Amendment of section 16.

**9.** In section 16 of the Principal Act,-

(i) in sub section (1), for the words "three years", the words "two years" shall be substituted.

(ii) for sub sections (3) and (4), the following shall be substituted. namely. -

"(3) the members will hold the office up to the period of two years and their office is liable to retire by rotation. However, in case of members from the Board of TTD, the term of office shall be up to the period of their term on the Board of TTD."

(iii) the numbers of sub sections (5) and (6) shall be renumbered as sub sections (4) and (5).

(iv) in sub section (5) as so renumbered, after the words "the Chairman", wherever it occurs, the words "/Chairperson, TTD" shall be inserted.

Amendment of section 17.

**10.** In Section 17 of the Principal Act,-

(i) for sub section (1), the following shall be substituted, namely,-

"(1) There shall be a Director-cum-Vice- Chancellor of the University who shall be appointed by TTD Board for a term of three years and who shall be eligible for re-appointment of one more term of not more than two years from out of the panel of names recommended by a Committee consisting of:

a) the Executive Officer, TTD;

(b) a nominee of the Governing Council of the Institute;

(c) a nominee of the Academic Senate of the Institute."

(ii) in sub section (2), for the words 'Chairman", the words "TTD Board" shall be substitute

(iii) in sub section (6), for the words 'until 50 prescribed shall be determined by the Chairman", the .words ., "Governing Council of the Institute" shall be substituted.

**11.** In Section 18 of the Principal Act, in sub section (3), for the words "and also the officer, authority or other body who or which, in the ordinary course, would have dealt with the matter", the words "/Chairperson, TTD, and also to the Executive Officer, TTD" shall be substituted. Amendment of section 18.

**12.** In Section 20 of the Principal Act, in sub section (1), for the words "Chairman", the words "Govering Council" shall be substituted. Amendment of section 20.

**13.** In Section 22 of the Principal Act, in clause (b), for the words "The Secretary to Government, Health Medical and Family Welfare Department", the words " The Executive Officer, TTD or his nominee" shall be substituted. Amendment of section 22.

**14.** In Section 23 of the Principal Act,- Amendment of section 23.

(i) the clauses (c), and (e) shall be omitted.

(ii) in clause (d), for the words "The Secretary to Government, Finance and Planning (Finance wing) Department or his nominee", the words "The FA & CAO or his nominee" shall be substituted.

**15.** In Section 28 of the Principal Act,- Amendment of section 28.

(i) in sub section (2), for the words "Government and any expenditure incurred in connection with such audit shall be payable by the Institute to the Government", the words "Governing Council " shall be substituted.

(ii) in sub section (4), for the word "Government", wherever it occurs, the words "Governing Council " shall be substituted.

**16.** In Section 29 of the Principal Act, the words "and copies of the report shall be submitted to the Chairman and the Government" shail be omitted. Amendment of section 29.

**17.** In section 36 of the Principal Act, for the word "Chairman", wherever it occurs, the words "TTD Board" shall be substituted. Amendment of section 36.

**18.** In Section 40 of the Principal Act, sub section (1) for the words "Government", wherever it occurs, the words "TTD Board" shall be substituted. Amendment of section 40.

## STATEMENT OF OBJECTS AND REASONS

Sri Venkateswara Institute of Medical Sciences, Tirupati (SVIMS) was established in 1992 (registered under the Society Registration Act.XXI of 1860) under the aegis of Tirumala Tirupati Devasthanams . Later it became a University by an Act No.12. of 1995 of Andhra Pradesh State Legislative Assembly. SVIMS is recognized by Medical PG Council of India (MCI) for running and awarding PG Degrees in various Medical PG Courses. It is also recognized by DBT, DST, ICMR, BARC, DRDO, WHO for award of research grants. It is also recognized under UGC Act and it is a member of Association of Indian Universities (AIU) and Commonwealth Universities (ACU).

The control of SVIMS is with the governing bodies of SVIMS i.e., Governing Council, Executive Board and Finance Committee. The Hon'ble Chief Minister is the Chairman-cum-Chancellor and also Chairman of the Governing Council. The Health Minister is the Chairman of the Executive Board and other members include various officials from Government and other Universities and academicians.

At present, various approvals required for effective functioning of SVIMS are obtained from Medical Health Department of State Government. In other words, even after receiving approvals from their Executive Committee or Finance Committee the said recommendations are sent to Medical Health Department for their orders for taking further action at SVIMS. This results in delay in taking decisions on important administrative, financial and various developmental issues relating to SVIMS besides there are delays in holding the meetings with the constitutional authorities.

TTD was partly funding this institution since the inception of SVIMS. In the SVIMS Act 12 of 1995, [under Section 3(2)], it is stated that, "the Institute shall function as an University established under a State Act and funded and maintained by the Tirumala Tirupati Devasthanams, Tirupati, as per section 111(4)(ii) of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987, read with the Second Schedule thereof'.

Since the inception of SVIMS, TTD was meeting the substantial of its both capital and Revenue funding (with a nominal grant from Government of Andhra Pradesh) and helping in development of SVIMS as a major National Medical Institution of repute in the Country. However TTDs representation at present in the Governing bodies of SVIMS like Governing Council, Executive Board and Finance Committee is very minimal.

For the above reasons, it is proposed to carry out necessary amendments to certain provisions of SVIMS Act so as to include SVIMS under the fold of TTD besides ensuring that SVIMS work as per various norms prescribed by UGC, other Acts and without disturbing the autonomous University status of SVIMS. The amendments are also necessary to allow TTD to constitute Governing bodies of SVIMS i.e., the Governing Council, Executive Board and Finance Committee for administering and monitoring the day to day functioning of the Institute and leading the way for quick decision making in the Hospital.

The bill seeks to give effect to the above objects and decision.

**ALLA KALI KRISHNA SRINIVAS**
**DEPUTY CHIEF MINISTER**
**HEALTH, FAMILY WELFARE AND MEDICAL EDUCATION**

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

Sri Venkateswara Institute of Medical Sciences University (Amendment) Bill, 2021 after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**ALLA KALI KRISHNA SRINIVAS**
**DEPUTY CHIEF MINISTER**
**HEALTH,FAMILY WELFARE AND MEDICAL EDUCATION.**

**P BALA KRISHNAMACHARYULU,**
**Secretary to State Legislation.**

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2021, నవంబరు, 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2021లోని 15వ శాసనసభ బిల్లు

**శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ విశ్వవిద్యాలయ చట్టము, 1995ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ విశ్వవిద్యాలయ (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును.

(2) ఇది ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1995లోని 12వ చట్టము.

2. శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ విశ్వవిద్యాలయ చట్టము, 1995 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో,-

(i) ఖండము (బి)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(బి) 'డైరెక్టర్' అనగా 17వ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన "డైరెక్టర్-కమ్-వైస్-ఛాన్సలర్" అని అర్థము.";

(ii) ఆ విధంగా సవరించబడిన ఖండము (బి) తరువాత ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,-

1987లోని 30వ చట్టము.

(బి-ఏ) "కార్యనిర్వహణాధికారి", ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987లోని 2వ పరిచ్ఛేదములో గల ఖండము (13)లో ఉన్న విధంగా అదే అర్థమును కలిగియున్నది.

(iii) (కె-ఏ) తిరుమల తిరుపతి దేవస్థానములు, ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987లోని 2వ పరిచ్ఛేదములో గల ఖండము (28)లో ఉన్న విధంగా అదే అర్థమును కలిగియున్నది.

(iv) (కె-బీ) తిరుమల తిరుపతి దేవస్థానముల బోర్డు, ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987లోని 2వ పరిచ్ఛేదములో గల ఖండము (2-ఎ)లో ఉన్న విధంగా అదే అర్థమును కలిగియున్నది.

(v) ఖండము (ఎల్) తరువాత ఈ క్రింది దానిని చేర్చవలెను. అదేదనగా,-

(ఎం) ప్రాయోజిత సంస్థ అనగా ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987లోని 2వ పరిచ్ఛేదపు ఖండము (28)లో నిర్దేశించబడి కార్యనిర్వాహక అధికారిచే ప్రాతినిధ్యం వహించబడిన తిరుమల తిరుపతి దేవస్థానములు అని అర్థము."

4వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 4వ పరిచ్ఛేదములో,-

(i) ఖండము (బి)లో "బోధనలో" అను పదముల తరువాత "గ్రాద్యుయేటు మరియు" అను పదములను చొప్పించవలెను.

(ii) ఖండము (ఇ)లో "కల్పించుట కొరకు" అను పదముల తరువాత "గ్రాద్యుయేటు మరియు" అను పదములను చొప్పించవలెను.

5వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టములోని 5వ పరిచ్ఛేదములో,-

(i) ఖండము (బి)లో "పాఠ్యప్రణాళిక కొరకు" అను పదముల తరువాత "గ్రాద్యుయేటు మరియు" అను పదములను చొప్పించవలెను.

(ii) ఖండము (బి)లో "టైటిల్స్‌లో" అను పదముల తరువాత "గ్రాద్యుయేటు మరియు" అను పదములను చొప్పించవలెను.

(iii) ఖండము (కె) తరువాత ఈ క్రింది క్రొత్త ఖండములను చేర్చవలెను. అవేవనగా,-

"(ఎల్) విశ్వవిద్యాలయము ఉచితమని భావించునట్లుగా ప్రతిభను గుర్తించుటకు ఫెలోషిప్పులు, స్కాలర్‌షిప్పులు, బహుమతులు మరియు అట్టి ఇతర అవార్డులను ఆరంభించుటకు మరియు ప్రదానం చేయుటకు;

(ఎం) (i) ప్రాయోజిత సంస్థ, విశ్వవిద్యాలయమునకు చెందిన వ్యవహారములు మరియు ఆస్తులు, దాని భవనములు, ప్రయోగశాలలు, గ్రంథాలయములు, మ్యూజియములు, వర్క్‌షాపులు మరియు పరికరాలను అట్టి వ్యక్తి లేదా వారు నిర్దేశించునట్టి వ్యక్తులచే తనిఖీ చేయుటకు మరియు బోధన మరియు విశ్వవిద్యాలయము నిర్వహించిన లేదా చేసిన ఇతర పనిలో లేదా విశ్వవిద్యాలయమునకు సంబంధించిన ఏదేని విషయమునకు సంబంధించి విచారణను జరిపించుటకు హక్కును కలిగి ఉండవలెను ప్రాయోజిత సంస్థ, ప్రతి సందర్భములో, అట్టి తనిఖీ లేదా విచారణను జరిపించుటకు గల ఉద్దేశ్యమును తెలియచేస్తూ విశ్వవిద్యాలయమునకు నోటీసును ఈయవలెను మరియు విశ్వవిద్యాలయము అక్కడ ప్రాతినిధ్యము వహించబడుటకు హక్కును కలిగివుండవలెను.

(ii) ప్రాయోజిత సంస్థ, కార్యనిర్వాహక బోర్డు అభిప్రాయములను తీసుకొనుటకై తనిఖీ నివేదిక నకలును వైస్-ఛాన్సలర్‌కు పంపవలెను మరియు అట్టి అభిప్రాయములు అందిన మీదట ప్రాయోజిత సంస్థ, వారు అవసరమని భావించినట్టి సలహాను ఈయవచ్చును మరియు విశ్వవిద్యాలయముచే తీసుకొనబడు చర్యకు సమయ పరిమితిని నిర్ణయించవచ్చును.

(iii) కార్యనిర్వాహక బోర్డు, ప్రాయోజిత సంస్థ నిర్ణయించునట్టి సమయములోగా వారు ఇచ్చిన సలహాపై తీసుకొనిన లేదా తీసుకొనుటకు ప్రతిపాదించిన చర్యను వైస్-ఛాన్సలర్ ద్వారా వారికి నివేదించవలెను.

(iv) ప్రాయోజిత సంస్థ, కార్యనిర్వాహక బోర్డు ఇచ్చిన ఏదేని సంజాయిషీ లేదా చేసిన విజ్ఞాపనను పరిశీలించిన తరువాత తమ సంతృప్తిమేరకు నిర్ణయించిన సమయములోగా విశ్వవిద్యాలయము చర్య తీసుకొనకుండా ఉండినపుడు, వారు ఉచితమని భావించునట్టి ఆదేశములను జారీచేయవచ్చును మరియు అట్టి ఆదేశములను విశ్వవిద్యాలయము పాటించవలెను."

5. ప్రధాన చట్టములోని 7వ పరిచ్ఛేదములో, (ఎ) (బి) (సి) (డి) (ఇ) (ఎఫ్) మరియు (జి) ఖండములకు బదులుగా ఈ క్రింది ఖండములను ఉంచవలెను, అవేవనగా,- 7వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(ఎ) టిటిడి బోర్డు ఛైర్మన్/ఛైర్‌పర్సన్;

(బి) టిటిడి కార్యనిర్వహణాధికారి;

(సి) డైరెక్టరు-కమ్-వైస్-ఛాన్సలర్;

(డి) డీను;

(ఇ) రిజిస్ట్రారు, మరియు సంస్థ అధికారులుగా ఉండుటకు విహితపరచబడునట్టి ఇతర వ్యక్తులు."

6. ప్రధాన చట్టములోని 8వ పరిచ్ఛేదములో,- 8వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఉప-పరిచ్ఛేదము (1)లో "ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి" అను పదములకు బదులుగా "టిటిడి ఛైర్మన్/ఛైర్‌పర్సన్" అను పదములను ఉంచవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (2)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(2) టిటిడి ఛైర్మన్/ఛైర్‌పర్సన్, అతను/ఆమె ఉచితమని భావించునట్టి రీతిలో సంస్థ పురోగతిని కాలానుగుణముగా సమీక్షించవలెను."

7. ప్రధాన చట్టములోని 9వ పరిచ్ఛేదములో ఉప-పరిచ్ఛేదములు (1) నుండి (17)కు బదులుగా ఈ క్రింది ఉప-పరిచ్ఛేదములను ఉంచవలెను, అవేవనగా,- 9వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(1) టిటిడి ఛైర్మన్/ఛైర్‌పర్సన్;

(2) డైరెక్టరు-కమ్-వైస్-ఛాన్సలర్;

(3) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమశాఖ ప్రభుత్వ కార్యదర్శి లేదా కార్యదర్శిచే నామనిర్దేశము చేయబడిన ప్రభుత్వ ఉప-కార్యదర్శి హోదాకు తక్కువ కాని అధికారి;

(4) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ (ఎండోమెంట్ల) శాఖ ప్రభుత్వ కార్యదర్శి లేదా కార్యదర్శిచే నామనిర్దేశము చేయబడిన ప్రభుత్వ ఉప-కార్యదర్శి హోదాకు తక్కువ కాని అధికారి;

(5) టిటిడి కార్యనిర్వహణాధికారి;

(6) టిటిడి సంయుక్త కార్యనిర్వహణాధికారి;

(7) వైస్-ఛాన్స్‌లరు, డా.ఎన్‌టిఆర్‌యుహెచ్‌ఎస్, ఆంధ్రప్రదేశ్;

(8) సంస్థ ఫ్యాకల్టీ డీన్; మరియు సంస్థ రిజిస్ట్రార్;

(9) తిరుపతిలోని టిటిడిలచే నామనిర్దేశం చేయబడిన ఇద్దరు సభ్యులు;

(10) ఛైర్మన్‌చే నామనిర్దేశం చేయబడు సంస్థ ఫ్యాకల్టీకి చెందిన ఇద్దరు సభ్యులు."

11వ పరిచ్ఛేదమునకు సవరణ.

8. ప్రధాన చట్టములోని 11వ పరిచ్ఛేదములో ఉప-పరిచ్ఛేదములు (1) నుండి (9)కు బదులుగా ఈ క్రింది ఉప-పరిచ్ఛేదములను ఉంచవలెను, అవేవనగా,-

"(1) టిటిడి కార్యనిర్వహణాధికారి;

(2) డైరెక్టరు-కమ్-వైస్-ఛాన్సలర్;

(3) తిరుపతిలోని టిటిడి సంయుక్త కార్యనిర్వాహణాధికారి;

(4) టిటిడి ఎఫ్ఏ& సిఏఓ;

(5) సంస్థ ఫ్యాకల్టీకి చెందిన డీన్;

(6) ఛైర్మనుచే నామనిర్దేశం చేయబడు తిరుమల తిరుపతి దేవస్థానముల ట్రస్ట్ బోర్డుకు చెందిన ఒక సభ్యుడు;

(7) విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు."

16వ పరిచ్ఛేదమునకు సవరణ.

9. ప్రధాన చట్టములోని 16వ పరిచ్ఛేదములో,-

(i) ఉప-పరిచ్ఛేదము (1)లో "మూడు సంవత్సరములు" అను పదములకు బదులుగా "రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదములు (3) మరియు (4)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(3) సభ్యులు రెండు సంవత్సరముల కాలావధి పాటు పదవిని కలిగియుందురు మరియు వారి పదవి వంతుల వారీగా విరమణ పొందుటకు అర్హమై ఉండవలెను. అయితే, టిటిడి బోర్డు సభ్యుల విషయములో పదవీకాలం టిటిడి బోర్డుపై వారి గడువు కాలావధి వరకు ఉండవలెను."

(iii) ఉప-పరిచ్ఛేదములు (5) మరియు (6) సంఖ్యలను ఉప-పరిచ్ఛేదములు (4) మరియు (5)గా తిరిగి సంఖ్య వేయవలెను.

(iv) ఆ విధముగా తిరిగి సంఖ్య వేయబడిన ఉప-పరిచ్ఛేదము (5)లో "ఛైర్మన్" అను పదములు ఎక్కడ వచ్చినను వాటి తరువాత "/ఛైర్‌పర్సన్, టిటిడి" అను పదములను చొప్పించవలెను.

17వ పరిచ్ఛేదమునకు సవరణ.

10. ప్రధాన చట్టములోని 17వ పరిచ్ఛేదములో,-

(i) ఉప-పరిచ్ఛేదము (1)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(1) విశ్వవిద్యాలయమునకు ఒక డైరెక్టరు-కమ్-వైస్-ఛాన్సలర్ ఉండవలెను. అతను ఈ క్రింది వారితో కూడియున్న కమిటీచే సిఫారసు చేయబడిన పేరుల జాబితా నుండి మూడు సంవత్సరముల కాలావధికి టిటిడి బోర్డుచే నియమించబడవలెను మరియు అతను రెండు సంవత్సరములకు మించని మరొక కాలావధి పాటు తిరిగి నియమించబడుటకు అర్హతను కలిగియుందురు:

(ఎ) టిటిడి కార్యనిర్వహణాధికారి;

(బి) సంస్థ పాలకమండలి యొక్క నామనిర్దేశితుడు;

(సి) సంస్థ అకడమిక్ సెనేటు యొక్క నామనిర్దేశితుడు."

(ii) ఉప-పరిచ్ఛేదము (2)లో "ఛైర్మన్" అను పదములకు బదులుగా "టిటిడి బోర్డు" అను పదములను ఉంచవలెను.

(iii) ఉప-పరిచ్ఛేదము (6)లో "ఆ విధముగా విహితపరచబడు వరకు ఛైర్మన్‌చే నిర్ధారించబడవలెను" అను పదములకు బదులుగా "సంస్థ యొక్క పాలకమండలి" అను పదములను ఉంచవలెను.

11. ప్రధాన చట్టములోని 18వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (3)లో "మరియు, సాధారణ క్రమములో ఈ విషయముతో వ్యవహరించి ఉండియుండెడి అధికారి, ప్రాధికార సంస్థ లేదా ఇతర నికాయము ఎవరైననూ లేక ఏదైననూ" అను పదములకు బదులుగా "/ఛైర్‌పర్సన్, టిటిడి మరియు టిటిడి కార్యనిర్వహణాధికారికి కూడా" అను పదములను ఉంచవలెను. 18వ పరిచ్ఛేదమునకు సవరణ.

12. ప్రధాన చట్టములోని 20వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో "ఛైర్మన్" అను పదములకు బదులుగా "పాలక మండలి" అను పదములను ఉంచవలెను. 20వ పరిచ్ఛేదమునకు సవరణ.

13. ప్రధాన చట్టములోని 22వ పరిచ్ఛేదపు ఖండము (బి)లో "ప్రభుత్వ కార్యదర్శి, ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ" అను పదములకు బదులుగా "టిటిడి కార్యనిర్వహణాధికారి లేదా అతనిచే నామనిర్దేశం చేయబడిన వ్యక్తి" అను పదములను ఉంచవలెను. 22వ పరిచ్ఛేదమునకు సవరణ.

14. ప్రధాన చట్టములోని 23వ పరిచ్ఛేదములో,- 23వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఖండములు (సి) మరియు (ఇ)లను వదివేయవలెను.

(ii) ఖండము (డి)లో, "ప్రభుత్వ కార్యదర్శి, ఆర్థిక మరియు ప్రణాళిక (ఆర్థిక విభాగం) శాఖ లేదా అతనిచే నామనిర్దేశం చేయబడిన వ్యక్తి" అను పదములకు బదులుగా "ఎఫ్ఏ మరియు సిఏఓ లేదా అతనిచే నామనిర్దేశం చేయబడిన వ్యక్తి" అను పదములను ఉంచవలెను.

15. ప్రధాన చట్టములోని 28వ పరిచ్ఛేదములో,- 28వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఉప-పరిచ్ఛేదము (2)లో, "ప్రభుత్వము మరియు అట్టి ఆడిటుకు సంబంధించి చేసిన ఏదేని ఖర్చును సంస్థ ప్రభుత్వమునకు చెల్లించవలెను" అను పదములకు బదులుగా "పాలక మండలి" అను పదములను ఉంచవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (4)లో "ప్రభుత్వము" అను పదము ఎక్కడ వచ్చినను "పాలకమండలి" అను పదములను ఉంచవలెను.

29వ పరిచ్ఛేదమునకు సవరణ.

16. ప్రధాన చట్టములోని 29వ పరిచ్ఛేదములో "మరియు నివేదిక నకళ్ళను చైర్మన్ మరియు ప్రభుత్వమునకు సమర్పించవలెను" అను పదములను వదలివేయవలెను.

36వ పరిచ్ఛేదమునకు సవరణ.

17. ప్రధాన చట్టములోని 36వ పరిచ్ఛేదములో "చైర్మన్" అను పదము ఎక్కడ వచ్చినను "టిటిడి బోర్డు" అను పదములను ఉంచవలెను.

40వ పరిచ్ఛేదమునకు సవరణ.

18. ప్రధాన చట్టములోని 40వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో "ప్రభుత్వము" అను పదములు ఎక్కడ వచ్చినను "టిటిడి బోర్డు" అను పదములను ఉంచవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ, తిరుపతి (స్విమ్స్)ను 1992లో స్థాపించడం జరిగింది. (సొసైటీ రిజిస్ట్రేషను చట్టము, XXI/1860 క్రింద రిజిష్టరు చేయబడినది). తదుపరి అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో 1995లోని 12వ చట్టము ద్వారా విశ్వవిద్యాలయముగా రూపొందినది. వివిధ వైద్య పిజి కోర్సులలో పిజి డిగ్రీలను నిర్వహించుటకు మరియు ప్రదానం చేయుటకు భారత వైద్య పిజి మండలి (ఎంసిఐ)చే స్విమ్స్ గుర్తించబడినది. ఇది రీసెర్చ్ గ్రాంటులను ఇచ్చుటకు, డిబిటి, డిఎస్‌టి, ఐసిఎంఆర్, బిఎఆర్‌సి, డిఆర్‌డిఓ, డబ్ల్యుహెచ్‌ఓచే కూడా గుర్తించబడినది. ఇది యుజిసి చట్టము క్రింద కూడా గుర్తించబడినది మరియు భారతీయ విశ్వవిద్యాలయముల (ఏఐయు) మరియు కామన్‌వెల్త్ విశ్వవిద్యాలయములు (ఏసియు) అసోసియేషన్‌లో సభ్యునిగా ఉన్నది.

స్విమ్స్ పాలక నికాయములు అనగా పాలకమండలి, కార్యనిర్వాహక బోర్డు మరియు ఆర్థిక కమిటీ ఆ నియంత్రణ క్రింద స్విమ్స్ ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రి ఛైర్మన్-కమ్-ఛాన్స్‌లరు మరియు పాలకమండలి ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. కార్యనిర్వాహక బోర్డు ఛైర్మన్‌గా ఆరోగ్య శాఖ మంత్రి ఉన్నారు మరియు ప్రభుత్వము మరియు ఇతర విశ్వవిద్యాలయముల నుండి వివిధ అధికారులు మరియు విద్యావేత్తలు ఇతర సభ్యులుగా ఉన్నారు.

ప్రస్తుతము స్విమ్స్ సమర్థవంతంగా పనిచేయుటకుగాను వివిధ ఆమోదములను రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ నుండి పొందడమైనది. ఇంకొక విధంగా చెప్పాలంటే, కార్య నిర్వాహక కమిటీ లేదా ఆర్థిక కమిటీ నుండి ఆమోదములు అందిన తరువాత కూడా సదరు సిఫారసులను, స్విమ్స్‌లో తదుపరి చర్య తీసుకొను నిమిత్తం ఉత్తరువుల కోసం వైద్య ఆరోగ్య శాఖకు పంపించడం జరిగింది. ఇందువలన రాజ్యాంగపరమైన ప్రాధికార సంస్థలతో సమావేశములను నిర్వహించుటలో జాప్యములకు తోడుగా స్విమ్స్‌కు సంబంధించిన ముఖ్యమైన పరిపాలక, ఆర్థిక మరియు వివిధ అభివృద్ధికర అంశాలపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతుంది.

స్విమ్స్ ప్రారంభము నుండి టిటిడి ఈ సంస్థకు కొంతవరకు ఆర్థిక సహాయం చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987లోని 111(4)(ii) పరిచ్ఛేదము, దానికి గల రెండవ అనుసూచి ప్రకారము రాష్ట్ర ప్రభుత్వ చట్టము క్రింద స్థాపించబడిన ఒక విశ్వవిద్యాలయముగా ఈ సంస్థ పని చేయాలని మరియు తిరుమల తిరుపతి దేవస్థానములు ఆర్థిక సహాయమును అందజేసి నిర్వహించవలెనని స్విమ్స్ 1995లోని 12వ చట్టము [3(2) పరిచ్ఛేదము క్రింద] తెలియజేయడమైనది.

స్విమ్స్ ప్రారంభము నుండి, దాని మూలధనము మరియు రాబడి రెండిటిలోను తగినంతగా ఆర్థిక సహాయాన్ని (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నుండి నామమాత్రపు గ్రాంటుతో) టిటిడి అందిస్తూ దేశములో ఖ్యాతిగాంచిన ఒక ప్రధాన జాతీయ వైద్య సంస్థగా స్విమ్స్‌ను అభివృద్ధి చేయుటలో సహాయపడుతున్నది. అయితే, ప్రస్తుతము, పాలకమండలి, కార్యనిర్వాహక

బోర్డు మరియు ఆర్థిక కమిటీవంటి స్విమ్స్ పాలక నికాయములలో టిటిడిల ప్రాతినిధ్యం చాలా తక్కువగా ఉన్నది.

పై కారణముల దృష్ట్యా, స్విమ్స్ విశ్వవిద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తి స్థాయికి భంగం వాటిల్లకుండా, యుజిసి, ఇతర చట్టముల ద్వారా విహితపరచబడిన వివిధ విధి విధానముల ప్రకారం స్విమ్స్ పనిచేసేటట్లు చూడడంతో పాటు టిటిడి పరిధి క్రిందకు స్విమ్స్‌ను చేర్చుటకుగాను స్విమ్స్ చట్టములోని కొన్ని నిబంధనలకు అవసరమైన సవరణలను చేయాలని ప్రతిపాదించుట జరిగినది. సంస్థ రోజువారీ కార్యకలాపములను నిర్వహించుటకు మరియు పర్యవేక్షణ చేయుటకుగాను స్విమ్స్ పాలక నికాయములు అంటే పాలకమండలి, కార్యనిర్వాహక బోర్డు మరియు ఆర్థిక కమిటీలను ఏర్పాటు చేయుటకు టిటిడిని అనుమతించుటకు మరియు ఆసుపత్రిలో సత్వర నిర్ణయము చేయుటకు వీలుకల్పించుటకు కూడా సవరణలు అవసరమై ఉన్నవి.

ఈ బిల్లు పై ఉద్దేశాలు మరియు నిర్ణయాన్ని అమలుచేయుటకు ఉద్దేశిస్తున్నది.

ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్
ఉపముఖ్య మంత్రి,
ఆరోగ్య, కుటుంబసంక్షేమ మరియు వైద్యవిద్య

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్
ఉపముఖ్య మంత్రి,
ఆరోగ్య, కుటుంబసంక్షేమ మరియు వైద్యవిద్య

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.